## డీసీసీ చైర్మెన్‌ను కలిసిన మాగి గ్రామ కాంగ్రెస్ నాయకులు



**నిజాంసాగర్, వుదయం:**

కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్‌ను శుక్రవారం నిజాంసాగర్ మండలం మాగి గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గత నెలలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మాగి గ్రామ సర్పంచుగా గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ పటేల్ గెలుపునకు క షిచేసి, భారీ మెజార్టీ వచ్చేలా క షిచేసిన డీసీసీ చైర్మెన్ సేవలు మరువలేనివని వారు కొనియాడారు. అనంతరం డీసీసీ చైర్మెన్ మాట్లాడుతూ త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అత్యాధిక మున్సిపల్ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకునేలా పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని కోరారు. డీసీసీ చైర్మెన్‌ను కలిసిన వారిలో మాగి గ్రామ కాంగ్రెస్ నాయకులు గుర్రపు శ్రీనివాస్‌పటేల్, గుర్రపు వెంకటేశం పటేల్, జయరాములు, జగన్, పండరి, శేఖర్, రామాగౌడ్, రాములు, సత్యయ్య, గంగారాం, బాలయ్య, మైశయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన కళ్యాణమండపంను పరిశీలించిన ఎమ్మెల్యే

**నిజాంసాగర్, వుదయం:**



గత 3 సంవత్సరాలుగా నిలిచినపోయిన కళ్యాణ మండపంను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు శుక్రవారం పరిశీలించారు. జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండల కేంద్రంలో శివాలయం పక్కన ఆర్య వైశ్య సంఘానికి చెందిన కళ్యాణ మండపం గత మూడు సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉండటం పట్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ వివరించగా వెంటనే స్పందించి జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు సమాచారం అందించారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులతో కలిసి ఆ ఫంక్షన్‌హాల్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. నిర్మాణ పనులు ఎందుకు నిలిచిపోయాయో తెలుసుకోవడమే కాకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరాన్ని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే ఈ కళ్యాణ మండపాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, సంఘ నాయకులు పాల్గొన్నారు. నిలిచిపోయిన పనులను పున: ప్రారంభిస్తున్నందుకు ఎమ్మెల్యేకు వారు క తజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ జోగులాంబ అమ్మ వారి నిజరూప దర్శనం చేసుకున్న ఎంపి మల్లు రవి, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్

**అలంపూర్, వుదయం**



వసంత పంచమి సందర్భంగా ఐదో శక్తి పీఠమైన శ్రీ జోగులాంబ అమ్మ వారి ఆలయంలో జరుగుతున్న సహస్ర కలశాభిషేకం, చండీ హోమం, అభిషేకం కార్యక్రమాల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుల మల్లు రవి, ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ శాసనసభ్యుడు డాక్టర్ సంపత్ కుమార్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి ఇన్చార్జి సరిత తిరుపతయ్య పాల్గొన్నారు. ఆలయాలకు విచ్చేసిన వారికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారని అలయాల కార్యనిర్వహణాదికారి దీప్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

**అందోల్, వుదయం**



మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో టీచర్స్ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ యుతుకారాం మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షలలో ప్రతి విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలని అందుకు ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతిరోజు మీ ఇంటి వద్ద పిల్లలతో పాటు మీరు ఉండి వారితో ఉదయము నాలుగు గంటలకు నిద్ర లేపి చదివించాలని కోరారు. ఈసందర్భంగా గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుతం వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో, ఇతర రంగాలలో విజయంసాధించి, స్థిరపడిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు రాయిపల్లి వీరప్ప, బాలరాజ్, అనిత, గణేష్, పాండు, పవిత్ర, కంచరి బ్రహ్మంలను ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజయం సాధించిన వారితో ప్రస్తుతము చదువుతున్న విద్యార్థులకు దశ దిశ నీ దేశం వారిచే చేయటం జరిగింది. వారు చదువు ప్రధాన్యతను వివరించారు. పూర్వ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లి దండ్రులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ కౌన్సిలర్ సి నరసింహారెడ్డి, అధ్యాపకులు శ్యామరావు పి రవికుమార్, రవీందర్, శివకుమార్, డాక్టర్ దత్తు, శంకర్, ప్రవీణ్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్ములమ్మ భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి..అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ

**గద్వాల జనవరి 23 (వుదయం ప్రతినిధి)**



జమ్ములమ్మ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ నెల 27 నుంచి ప్రారంభమవుతున్న జమ్ములమ్మ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి మంగళ, శుక్ర వారాల్లో వేలాది సంఖ్యలో భక్తులు ఆలయానికి వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, బారికేడ్లు ఏర్పాటు చేసి క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. భక్తులకు తాగునీటి ఏర్పాటు, మరుగుదొడ్లు, పరిశుభ్రతకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. ఎమర్జెన్సీ సేవలను అందుబాటులో ఉంచాలని, మెడికల్ క్యాంపులను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. ప్రత్యేక బస్ షెల్టర్ ఏర్పాటు చేసి, అక్కడ మాత్రమే డ్రైవర్లు బస్సులు పార్క్ చేయాలని, రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులపై ఉన్న వైన్ షాపుల కారణంగా ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, కిందకు వేలాడే విద్యుత్ తీగలు ఉంటే వాటిని పైకి సరి చేయించాలని విద్యుత్ శాఖ అధికారికి సూచించారు. చెరువు కట్ట పైనుంచి జలాశయంలోకి భక్తులు వెళ్లకుండా నిరంతర పర్యవేక్షణ చేయించాలని, నీటి ప్రమాదాలు జరిగితే భక్తులను రక్షించడానికి గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ తరపున అవసరమైన భాషల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జమ్ములమ్మ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జమ్ములమ్మ ఆలయ ఈఓ పురేందర్, జిల్లా మత్స్యశాఖ అధికారిని షకీలా భాను, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఎక్సైజ్ అధికారి గణపతి రెడ్డి, సిఐ టంగుటూరి శ్రీను, విద్యుత్ శాఖ ఏఈ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల, వుదయం**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల జిల్లా కేంద్రంలోని వ్యాపారం సంస్థలు వివిధ వృత్తిలో ఉన్న వారికి మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు అందజేయడం జరిగినది. అదేవిధంగా వివిధ కుల సంఘాలకు కమిటీ హాల్ నిర్మాణాలకు ఎమ్మెల్యే నిధులను కేటాయించి ప్రొసీడింగ్ పత్రము ను అందజేశారు. ఎమ్మెల్యే దంపతులకు వివిధ సంఘం నాయకులు, మహిళలు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో వివిధ కుల సంఘాలు, అన్ని వర్గాల అసోసియేషన్ ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్కరికి సమావేశాలు నిర్వహించు కోవడానికి కమిటీ హాల్ కావాలని కోరడం జరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని దూర దృష్టితో ఆలోచించి ఎకరం 1/2 గద్వాల రింగ్ రోడ్డు సమీపంలో కేటాయించడం జరిగింది. మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ లో అన్ని యూనియన్లకు మంచి హాలు, వసతులతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. రెండు మూడు కోట్లతో రెండు సంవత్సరాలలో పూర్తిచేసే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. మొదటి విడతగా 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. త్వరలోనే పనులను ప్రారంభించి అక్కడ వివాహ వేడుకలు చెసుకోడానికి మూడు కమ్యూనిటీ హాల్లో కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గద్వాల నియోజకవర్గం ప్రతి గ్రామంలో హిందువులకు దేవాలయం దగ్గర, మసీదు దగ్గర, క్రిష్టియన్ కు చర్చి దగ్గర 225 కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ వివాహ శుభకార్యాలు జరుపుకోవాలని వసతులతో నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రతి కుల సంఘానికి కూడా కమిటీ హాల్ నిర్మాణానికి నిధులను కేటాయించడం జరిగింది. ఇప్పటికే కొన్ని కుల సంఘాలు కమిటీ హాల్ నిర్మాణము పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. గద్వాల ప్రాంతం మరింతగా అభివృద్ధి చేసే విధంగా నా వంతు ప్రయత్నం చేయడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు అభివృద్ధికి సహకరించాలని కోరారు. త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో అభివృద్ధి చేసే వారికి ఆశీర్వదించాలని కోరారు. భవిష్యత్తులో గద్వాల ప్రాంతం మరింత అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి బాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ విజయ్, రామకృష్ణ నాయుడు, నరహరి శ్రీనివాసులు, శ్రీను ముదిరాజ్, తుమ్మల నర్సింహులు, ఆంజనేయులు, నాయకులు కురుమన్న, ఆలూరు రామయ్య శెట్టి, సుదర్శన్, ధర్మ నాయుడు, రామాంజనేయులు, దౌలన్న, సంగాల నర్సింహులు, చిరు ముదిరాజ్, రంగస్వామి, పవన్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్షర ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



**అలంపూర్, వుదయం**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలోని అక్షర ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ యు.మహేందర్ ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా చిన్నారులతో కలిసి అమ్మవారికి పూలమాల వేసి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన చిన్నారులతో వసంత పంచమి పూజా కార్యక్రమం నిర్వహించి, విద్యార్థులకు, పాఠశాలకు విచ్చేసిన తల్లిదండ్రులకు తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా, చిన్నారులకు, ఉపాధ్యాయ బృందానికి వసంత పంచమి శుభాకాంక్షలు అంటూ చిన్నారులకు ఆ అమ్మవారి దీవెనలు ఆశీర్వాదాలు ఎల్లప్పుడు చిన్నారుల మీద ఉండాలంటూ సకల విద్య స్వరూపిని పరాశక్తి జ్ఞాన ప్రధాని శ్రీ సరస్వతి దేవి అమ్మ వారి కరుణ కటాక్షాలు ప్రతి ఒక్కరికి లభించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థుల పాల్గొన్నారు.

## శక్తి పీఠంలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసము



**నారాయణపేట వుదయం**

శ్రీ శారదాంబ కళ్యాణ మండపంలో వసంత పంచమి శుభ పర్వదినాన్ని పురస్కరించుకొని శక్తిపీఠం ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా శుక్రవారం నిర్వహించారు. విద్యా దేవి సరస్వతీ అమ్మవారి కటాక్షం పొందాలని తల్లిదండ్రులు తమ చిన్నారులతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ప్రారంభంగా కృష్ణ యజుర్వేద స్మార్త పండితులైన ఉట్కూర్ విభావసు పురోహిత్, గంగాపురం రామకృష్ణ శర్మ, చాగాపురం చంద్రకాంత్ శర్మ వారి పవిత్ర చేతుల మీదుగా వేదమంత్రాలతో అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద ఘోషతో, పీఠ ప్రాంగణం ఆధ్యాత్మిక కాంతితో కళకళలాడింది. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు.పూజ అనంతరం శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ దాస్వామి శాంతానంద పురోహిత్ విచ్చేసిన భక్తులకు విద్యాభ్యాసం, సంస్కారవంతమైన జీవితం, గురుభక్తి, ధర్మమార్గం వంటి అంశాలపై స్ఫూర్తిదాయక ప్రవచనం అందించారు.విద్య కేవలం అక్షర జ్ఞానం మాత్రమే కాదు, మంచి నడవడిక, సంస్కారం, విలువలతో కూడిన జీవితమే నిజమైన విద్య అని పేర్కొంటూ తల్లిదండ్రులకు విలువైన మార్గదర్శనం చేశారు. చిన్నారులు ధర్మబద్ధంగా ఎదగాలని ఆశీర్వచనం అందించారు. తదుపరి భక్తులందరూ స్వామివారి ఆశీస్సులు పొంది, అన్నప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు, తల్లిదండ్రులు, చిన్నారులు, సేవాదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**అలంపూర్, వుదయం**



వడ్డేపల్లి మండలం జూలేకల్ గ్రామంలో శుక్రవారం గ్రామ యువత సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జనవరి 23న నేతాజీ జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. ఆయన భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానేత. గ్రామ యువత నేతాజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. "నాకు రక్తం ఇవ్వండి, మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అనే ఆయన నినాదం యువతను ఇప్పటికీ ప్రేరేపిస్తుంది. ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి తెల్ల దొరల వెన్నులో వణుకు పుట్టించిన ధైర్యవంతుడని, మాతృభూమి దాస్య శృంఖలాలు తెంపిన మహనీయుడని యువత కొనియాడారు. సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు దేశభక్తిని, త్యాగభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

## హైదరాబాద్ డిపో బస్సులు సర్వీస్ రోడ్డు వెంబడి వెళ్లేలా చర్యలు తీసుకోండి

### డిపో మేనేజర్ ఫిర్యాదు చేసిన కంచరి బ్రహ్మం

**అందోల్, వుదయం**



మెదక్ జిల్లా అల్లాదుర్గంలో నేషనల్ హైవే నుండి కాకుండా హైదరాబాద్ డిపోకు చెందిన బస్సులు సర్వీస్ రోడ్ వెంబడి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షుడు కంచరి బ్రహ్మం కోరారు.శుక్రవారం హైదరాబాద్ డిపో మేనేజర్ కు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం లో మాట్లాడుతూ సబ్ డివిజన్ కేంద్రమైన అల్లాదుర్గం నుండి వివిధ పనులు నిమిత్తం ప్రజలు, ఉద్యోగులు వెళుతుంటారని, పిట్లం– బిచ్కుంద వెళ్లే హైదరాబాద్ 1, 2. డిపోకు చెందిన బస్సులు అల్లాదుర్గం సర్వీస్ రోడ్ నుంచి కాకుండా హైవేపై నుండి వెళ్తున్నాయని డీఎంకు ఫిర్యాదు చేశారు.ఐ బి చౌరస్తా నుండి వట్ పల్లి , రేగోడు, తో పాటు అల్లాదుర్గం మండలలోని వివిధ గ్రామాల ప్రజలు నిత్యం ఈచౌరస్తా నుండి వెళ్తుంటారని హైదరాబాద్ డిపోకు చెందిన బస్సులు ఫ్లైఓవర్ పై నుండి వెళ్తున్నాయని దీంతో ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించవలసి వస్తుందని తెలిపారు.వివిధ డిపోలకు చెందిన బస్సులు సర్వేస్ రోడ్ నుండి నడుస్తున్నప్పటికీ, హైదరాబాద్ డిపో బస్సులు ఎక్కువగా ఉన్నాయని ,వెంటనే తగిన చర్యలు తీసుకొని అల్లాదుర్గంతో పాటు, ఐబి చౌరస్తా సర్వేస్ రోడ్డు నుండి హైదరాబాద్ డిపోకు చెందిన బస్సులు నడపాలని డిపో మేనేజర్ కు కోరారు.

## కలెక్టరేట్ లో జాతీయ ఓటరు దినోత్సవం

**నారాయణపేట టౌన్, వుదయం**



జాతీయ ఓటరు దినోత్సవా న్ని పురస్కరించుకొని శుక్రవారం నారాయణపేట కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఓటరు దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పాలనా ధికారి సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్, ఏవో శ్రీధర్ పాల్గొని జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారతదేశ పౌరు లమైన మేము, ప్రజాస్వా మ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదా యాలను కాపాడుతూ, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల పవిత్రతను నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎన్ ఎమ్ లు స్క్రీనింగ్ పర్సంటేజ్ పెంచాలి ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అజ్గర్ అలీ

**గద్వాల, వుదయం**



జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జె సంధ్యా కిరణమై ఆదేశాల మేరకు పాత డిఎంహెచ్ఓ ఆఫీస్ నందు శుక్రవారం హైరిస్క్ ప్రెగ్నెన్సీ కై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏ ఎన్ ఎమ్ లకు ఎన్ సి డి ప్రోగ్రాంలో భాగంగా ఫోర్త్ రౌండ్ స్క్రీనింగ్ గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించాలి. ఏఎన్ఎం ఎన్సీడీ స్క్రీనింగ్ 30 సంవత్సరాల పైబడిన వారందరికీ చేయాలని, స్క్రీనింగ్ నడుస్తున్న సందర్భంగా స్క్రీనింగ్ లో వెనుక ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏ ఎన్ ఎమ్ లకు మిగిలి ఉన్న రోజులలో స్క్రీనింగ్ పూర్తి చేయాలని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డును ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని, సమయం 60 రోజులే మిగిలి ఉన్నదని గుర్తు చేశారు. అదేవిధంగా బీపీ, షుగర్ వారిని క్యాన్సర్ తో బాధపడుతున్న వారిని ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. స్క్రీనింగ్ నందు ఏవైనా ఇబ్బందులు తలెత్తినచో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కి అడిగి తెలుసుకోవాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో స్టేట్ అధికారులు, జిల్లా అధికారులు, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏ ఎన్ ఎమ్ లు, జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అవగాహన సదస్సు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, వుదయం**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మా ఫంక్షన్ సంగారెడ్డి జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం కు ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రఘునందన్ రావు ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ మా హారతి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు మన ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయి. బైకు పైన ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ వాడటం ఓవర్ స్పీడ్ నివారించడం మొబైల్ ఫోన్ ఉపయోగం ఆపడం వంటి సాధారణ నియమాలు పాటిస్తే చాలామంది జీవితాలు కాపాడుకోవచ్చు అన్నారు.అలాగే ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ట్రాఫిక్ నియమాలు పాటించి అందరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అరైవ్ అలైవ్ – 2026 అభియాన్ లక్ష్యంగా అందరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలి అని అలాగే పోలీస్ శాఖను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా నిర్వహించాలని సూచించారు.ముఖ్యంగా యువకులు చాలా మంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నరు. యువకులు మద్యం తాగి వాహనాలు నడపడం ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు లైసెన్స్ ఉన్న వారికి మాత్రమే వాహనాలు నడపాలి దీనికి బాధ్యత వహించాల్సింది యువత తల్లిదండ్రులని కూడా వారి పిల్లలకు ఇవ్వకుండా వారిని నచ్చా చెప్పాలని ఎమ్మెల్యే తల్లిదండ్రులకు సూచించారు.ఈకార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి , కంగ్టి సీఐ వెంకటరెడ్డి , నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి , నారాయణఖేడ్ ఎమ్మార్వో, వివిధ ఉన్నదా అధికారులు, నియోజకవర్గంలోని సబ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ యంత్రాంగం విద్యార్థిని విద్యార్థులు ప్రజలు నాయకులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, వుదయం**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులో గల నిజాంపేట్ బాచేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎన్ సి సి ఫ్ ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ వారి సౌజన్యం తో ప్రభుత్వ మద్దతు ధర 8000 రూపాయలతో కొనుగోలు చేస్తున్న సందర్భంగా కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వ్యవసాయ అధికారులు నూతన్ కుమార్, నూతన సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండ సీఐ గా బాధ్యతలు చేపట్టిన రఘువీర్ రెడ్డి

**వెల్దండ, వుదయం**



వెల్దండ నూతనసర్కిల్ ఇన్స్పెక్టర్ గా రఘువీర్ రెడ్డి సిఐ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన సీఐ విష్ణువర్ధన్ రెడ్డి హైదరాబాదుకు బదిలీ పై వెళ్లారు బాధ్యతలు చేపట్టిన రఘువీర్ రెడ్డి నల్గొండ డిసిఆర్బి నుండి బదిలీపై వచ్చారు. బదిలీపై వెళ్తున్న విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి లు నూతన సిఐ రఘువీర్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం

**వెల్దండ, వుదయం**



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని మండల తహసిల్దార్ కార్తీక్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో నాయకులు అధికారులు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి బస్ స్టేజి సమీపంలో మానవహారం నిర్వహించి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎర్ర శీను, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం సంకాపురం సర్పంచ్

**అలంపూర్, వుదయం**

అయిజ మండలంలోని సంకాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జ్ఞాన సరస్వతి విగ్రహం వద్ద శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. విగ్రహ దాత మహదేవమ్మ, వెంకట్ రెడ్డి దంపతులు సొంత ఖర్చుతో చిన్నారులకు పలకలు బలపాలు అందజేశారు.

## ఆత్మ కమిటీ చైర్మన్ కచుర్ రావుకు సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు

**వట్టిపల్లి వుదయం**



వట్టిపల్లి లైన్స్ క్లబ్ సభ్యులు అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ చైర్మన్ కచు ర్ రావు బోధన్ లైన్స్ క్లబ్ ఓరియంటేషన్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు అందుకు ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు కు క్లబ్బు గవర్నర్ అమర్నాథ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువులతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ శ్రీ అనంతరెడ్డి డి సి పెద్దన్న సభ్యులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## సైదులు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు


**వెల్దండ, వుదయం**



మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలో నిర్వహించిన సైదులు దర్గా ఉర్సు జాతర గంధోత్సవం ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం దర్గా కమిటీ సభ్యులు,గ్రామస్తులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. గతంలో సైదులు దర్గా ఆవరణలో చేపట్టిన మొత్తం రేకుల షెడ్డు నిర్మాణం భక్తులకు చాలా సౌకర్యవంతంగా ఉందని దర్గా నిర్వాహకులు,గ్రామస్తులు గుర్తు చేసి కృతజ్ఞతలు తెలిపారుకార్యక్రమంలో దర్గా నిర్వాహకులు, గ్రామస్తులు పరిసర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవాలి– జిల్లా కలెక్టర్

**హనుమకొండ, వుదయం:**





ప్రజాస్వామ్యంలో18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ గా తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపుని చ్చారు. ఈ నెల 25న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో కలెక్టర్ స్నేహ శబరిష్, ఓటర్లతో దేశ పౌరులుగా మేము ప్రజా స్వామ్యంపై విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతాం. కులం, మతం, జాతి, వర్గం, భాషాపర మైన ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తాం' అని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజే సేందుకు, ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకు నేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ప్రతి ఏటా జనవరి 25ను జాతీయ ఓటర్ల నిర్వహిస్తోందన్నారు. దినోత్సవాన్ని ప్రజాస్వామ్య దేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన, ఎక్కువ మంది ఆదరణను పొందిన పాలకులను మన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకునేం దుకు ఓటు హక్కు కల్పించడం జరిగిం దన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి గతంలో ప్రజలకు చాలా తక్కువగా అవగాహన ఉండేదని, ప్రస్తుతం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నందున ప్రతి పౌరుడు ఓటు విశిష్టతను తెలుసుకొనేందుకు అవకాశం కలిగిందన్నారు. ఓటర్ల దినో త్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్ష కులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రజలను చైతన్యపరచాలి– తహశీల్దార్ నాగరాజు

**బయ్యారం, వుదయం**



బయ్యారం మండల కేంద్రంలోని జాతీ య ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని తహశీల్దార్ కార్యాల యంలో,ప్రభుత్వ జూనియర్ కళాశా లలో జాతీయ ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ ను మండల తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులతో చేపించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ నా దేశం – నా ఓటు అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగిం చుకునేలా వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడానికి కార్యక్ర మాలు నిర్వహిస్తున్నమన్నారు.ఈ కార్య క్రమంలో ఎంఈఓ దేవేంద్ర చారి, ఆర్ఐలు సందీప్, ఉపేందర్, బిఎల్ఓ లు,జిపిఓలు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యారిని విద్యా ర్థులు, పాఠశాల ఉపాధ్యాయులు తది తరులు పాల్గొన్నారు.

# మాతా శిశు సంరక్షణ ప్రధాన లక్ష్యం – డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య

**హనుమకొండ, వుదయం:**



కమిషనర్ కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు అర్మాన్ శిక్షణ టీం ఆధ్వర్యంలో వరంగల్ డీఎంహెచ్ఓ కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ జిల్లాలోని ఏఎన్ఎం లకు సమీకృత అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ నియజ్మలపై హైరిస్క్ ప్రెగ్నెన్సీ పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ఈ శిక్షణ వల్ల గర్భిణీ స్త్రీలలో ప్రమాద సూచికలను గుర్తించడం లో ఏ ఎన్ యం లలో మరింత నైపుణ్యత పెరుగుతుంద న్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ కి సంబంధించి అధిక రక్తపోటు, డయా బెటిస్, ఎక్లామ్షియా, గర్భాశయ సమస్యలు, గతంలో వారికి గర్భధారణ లో ఎదురైన సమస్యలు, శిశువులో కద లికలు తగ్గడం, తీవ్ర రక్తహీనత తదితర ప్రమాదకరమైన లక్షణములను ఏఎన్ఎం లు ముందే గుర్తించడం వలన వారి పట్ల ప్రత్యేకమైనటువంటి వైద్య సహాయం అందేలా చూడవచ్చున న్నారు. గర్భిణీ స్త్రీలు మాతా శిశు సంరక్షణ కార్డులో పొందుపరిచిన విష యాలన్నింటినీ చదివేలా చూడాల న్నారు. అర్మాన్ శిక్షణ సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ సౌజన్య హైరిస్క్ ప్రెగ్నెన్సీ కి సంబంధించిన అన్ని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా శిక్షణ అందించారు. గుర్తించిన లక్షణంలను బట్టి గర్భిణీ స్త్రీలకు వారి జీవనశైలి విధానంలో మార్పులతోపాటు, నిపుణుల వైద్య సేవలు అందించడం జరుగుతుందని ద్వారా మాతృ శిశు మరణాలు జరగ కుండా నివారించవచ్చునన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో వివరాలను ఏ విధంగా నమోదు చేయాలో వివరించారు.మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా గర్భిణీ నమోదు ,సహజ ప్రసవాలు ,లింగ నిర్ధారణ అంశాలను వివరించారు. మొదటి రోజు 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రెండవ రోజు 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏడు పట్టణా ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన ఏఎన్ఎం లకు శిక్షణ అందించారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా రేపటినుండి వారం రోజులపాటు అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలని లింగనిర్ధా రణ పరీక్షలు నేరమని అమ్మాయి అయినా అబ్బాయి అయినా సమానంగా ఆదరించాలని అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్మాన్ నుండి డాక్టర్ వి. సౌజన్య , కె.ప్రసాద్,డెమో వి అశోక్ రెడ్డి స్టాటిస్టి కల్ అధికారి శ్రీ ప్రసన్నకుమార్ డిడిఎం ప్రవీణ్ , హెచ్ ఇ ఓ సి హెచ్ రాజేశ్వర్ రెడ్డి, వినోద్, రంజిత్ తదిత రులు పాల్గొన్నారు

# ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరం

**రాయపర్తి వుదయం:**



మండలం లోని బంధనపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ,పశుసం వర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరాని స్థానిక సర్పంచ్ గుగులోత్ ఆక్రి రాంజీ స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ సుధ కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ ఇంట్లో పాడి పశువులు ఉండడం వలన కల్తీ లేని పాలను తాగొచ్చు అనిప్రతి ఒక్కరూ రోజు ఒక్క గ్లాస్ పాలు తాగడం వల్ల మనకు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.కేవలం ఆడ దూడలు పుట్టే విధంగా తయారు చేసినసెమెన్ గోపాల మిత్రుల వద్ద అందుబాటులో ఉంది రైతులు సద్వినియోగించుకోగల రని దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకోవడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు దాని ద్వారా ఆరోగ్యంగా ఉంటాయని, ఎద లక్షణాలు గుర్తించి ఆవులలో ఎదకాలం 24 గంటలు ఉంటుంది మరియు గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుంది కనుక గమనించి సరైన సమయంలో కృత్రిమ గర్భదారణ చేయించుకోవాలి . రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలి అలాగే గేదెలు ఉదయం ఎదకు వచ్చిన సందర్భంలో మరుస టి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు. గ్రామ పాడి రైతులు 62 పశువులు రాగా 28 ఎదకురాని, 29 దూడలకు నట్టల నివారణ మందులు, 14 గర్భకోష వ్యాధులు, 19 పశువులకు సాధన చికిత్స అందించామని తెలి పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్ సాగర్, గోపాలమిత్ర సూపర్వైజర్. ముజ్జిగ, అనిల్ రావు, జీవో లెక్ష్మణ్ ఓఎస్ బాధ్య. గోపాలమి త్రులు. చెవ్వల. రమేష్, బానోతు. రమేష్ గ్రామ పాడి రైత రైతులు తదిత రులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీలో చేరిన నామాలపాడు వార్డు సభ్యులు చీమల కృష్ణ

**బయ్యారం, వుదయం**



భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలన కు ఆకర్షితులై నామాలపాడు వార్డు సభ్యులు బీజేపిలో చేరారు. బయ్యారం మండలం నామాలపాడు గ్రామపంచా యతి కాంగ్రెస్ పార్టీకి చెందిన 5వ వార్డు సభ్యులు చీమల కృష్ణ శుక్ర వారం బీజేపీ మండల కార్యదర్శులు తుమ్మల శ్రీనివాస్,ఊకె రామ్మూర్తి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు.వీ రికి ఊకె రామ్మూర్తి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్ని కల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్ర మంలో అడపు జై, దాసరి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'మిషన్ ఎక్స్సెలెన్స్' ను ప్రారంభించిన కలెక్టర్ స్నేహ శబరిష్

**హనుమకొండ, వుదయం**




జిల్లాలోని విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేకంగా రూపొందిం చిన కోచింగ్ "మిషన్ఎక్స్సెలెన్స్" కార్య క్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్ మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకళాశాల (బాలికలు)లో శుక్ర వారం ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో చేపట్టిన ఈ కార్యక్ర మంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూని యర్ కళాశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల జూనియర్ కళాశా లల్లో చదువుతున్న విద్యార్థులలో ప్రతిభ కనబరిచిన టాపర్ల ను ఎంపిక చేసి, మొత్తం 80 మంది విద్యార్థులకు (40 బాలికలు, 40బాలురు) ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో జేఈఈ, ఐఐటీ, నీట్, ఏప్ సెట్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిం చనున్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ప్రతిభలో ఏ మాత్రం తక్కువ కాదని, సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన కోచింగ్ లభిస్తే జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉన్నత ర్యాంకులు సాధించగ లరని తెలిపారు. ఈ లక్ష్యంతోనే "మిషన్ ఎక్స్సెలెన్స్" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు.70 రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణ శిబిరంలో కెఎంసి, నిట్ ప్రొఫెసర్లు, జిల్లాలోని సీనియర్ అధ్యా పకుల ద్వారా అకడమిక్ శిక్షణ, మోడల్ పరీక్షలు, డౌట్ క్లియరింగ్ సెషన్లు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం డిస్ట్రిక్ ఇంట ర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అజ్మీరా గోపాల్ ఆధ్వర్యంలో, జిల్లా సమన్వయ అధికారి మరియు మడికొండ కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి అధ్యక్ష తన నిర్వహించబడింది. ఈ కార్యక్ర మంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల బాలురు వర్ధన్నపేట ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్పి పార్టీలో చేరిన వివిధ పార్టీల నేతలు

**భూపాలపల్లి, వుదయం ప్రతినిధి**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపా లపల్లి మండలం లోని దూదేకులపల్లి గ్రామంలో పలు పార్టీల నేతలు టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యం లో పార్టీ లో చేరారు. తెలంగాణ రాజ్యా ధికార పార్టీ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండ లంలోనిదూదేకులపల్లి గ్రామంలో పార్టీ జెండా గద్దె ప్రారంభోత్సవం మరియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనం గా నిర్వహించబడింది. ఈ కార్యక్ర మంలో భూపాలపల్లి టిఆర్పి పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ గారు పాల్గొని జెండాగద్దెను ప్రారంభించి పార్టీ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులతో కలిసి జెండాను ఎగరవేశారు.అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో త్వరలోనే టిఆర్పి జెండా గద్దెలు ఏర్పాటు చేసి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి గడపకు టిఆర్పి అజెండా చేరే విధంగా కార్యక ర్తలు, నాయకులు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.తెలంగా ణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల హక్కుల కోసం ఏర్పడిన ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని పేర్కొంటూ, బహుజనుల రాజ్యాధికా రమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. పార్టీ గుర్తు కత్తెరను ప్రతి గడపకు చేరేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. 2028లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికా రంలోకి వచ్చి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ని ముఖ్య మంత్రిగా చేయడమే మన లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకు తొలి అడు గుగా భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మన పార్టీ అభ్యర్థిగా మనం గెలిచి పార్టీ అధినేతకు బహుమతిగా అందించాలని, ఈ దిశగా అందరూ ఐక్యంగా కృషి చేయాలని రవి పటేల్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్ సామల శ్రీలత మడే సంతోష్ శ్రీకాంత్ ప్రణీత్ మామిడి శ్రీకాంత్ దూదేకుల పల్లి గ్రామ పార్టీ నాయకులు, కార్యక ర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తులకు రవాణా పరంగా ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టాలి: జిల్లా కలెక్టర్

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**



మేడారం జాతరకు వెళ్లే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బం దీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శుక్ర వారం ఆయన కాటారం నుండి మహా ముత్తారం వరకు, భూపాలపల్లి నుండి గొల్ల బుద్దారం వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారుల పరిస్థితిని పరిశీలిం చారు. ఈ సందర్భంగా రహదారుల మరమ్మత్తులు, గుంతల పూడ్చివేత, రోడ్డు వెడల్పు, సైన్‌బోర్డుల ఏర్పాటు, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం కమలా పూర్‌లో జరుగనున్న మినీ మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు అవసరమైన తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, పారిశుధ్యం, పార్కింగ్ సౌకర్యాలు సమృద్ధిగా కల్పిం చాలని, భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదే శించారు.జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రవాణా నియంత్రణ, ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.మినీ మేడారం ఆలయ పూజారులకు భవన నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి రమేష్, తహసీల్దార్ శ్రీనివాసు తదిత రులు పాల్గొన్నారు.

## కంబాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం



**బయ్యారం, వుదయం**

కంబాలపల్లి సబ్ స్టేషన్ లో కొత్తగా 8ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చెయ్యడం కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కంబా లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివే స్తున్నట్లు ఏఈ సుమన్ ఒక ప్రకటనలో పెర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

# అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

**జయశంకర్ భూపాలపల్లి వుదయం:**



అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి నట్లు అన్నారం గ్రామ అంగన్వాడీ టీచర్ లు శ్రీలత స్వరూప లు తెలిపారు శుక్రవారం వసంత పంచమిని పురస్క రించుకొని మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామంలోని అంగన్వాడి 1,2 సెంటర్లలో ముగ్గురు చిన్నారు లకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వ హించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు గ్రామపంచాయతీ కారోబార్ రవీందర్ రెడ్డి, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నట్లు తెలిపారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడేది ఓటు హక్కు మాత్రమే



**జైపూర్, వుదయం**

జైపూర్ మండలంలోని దుబ్బ పల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం రోజున జాతీయ ఓటు హక్కు దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పాలన ఆఫీసర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఓటు హక్కు పై గ్రామము లో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకమైందని అన్నారు 18 సంవత్సరాలు దాటిన ప్రతి యువతి యువకులు ఓటు హక్కును కలిగి ఉండాలని ఎవరికైనా గ్రామాల లో ఓటు హక్కు లేకుంటే వెంటనే ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవా లని సూచించారు. తమకు ఇష్టం వచ్చిన నాయకుడిని ఓటు హక్కు ద్వారా మాత్రమే ఎన్నుకోవచ్చని అన్నారు గ్రామంలోని ప్రజల చేత విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

# జర్నలిస్టుల పాత్ర గొప్పది

## జిల్లా కలెక్టర్డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**హనుమకొండ టౌన్, వుదయం:**



టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమ కొండ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల 2026 డైరీని హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆవి ష్కరించారు. శుక్రవారం హనుమ కొండ సుబేదారిలోని కలెక్టర్ కార్యాల యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టుల పాత్ర గొప్పదని అన్నారు. జర్నలిస్టుల డైరీని తన చేతుల మీదుగా డైరీఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రతిఒక్కరు భాద్యతగా ఉండలని అందులో తాను కూడా ముందు వరుసలో ఉంటానని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భం గా జర్నలిస్టు యూనియన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరి ష్కారంలోటీయూడబ్ల్యూజే (ఐజేయూ) ముందుంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్, కంకనాల సంతోష్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవ మూర్తి, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి సాయిరాం, డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, ఎంఎ. నయీం, జిల్లా కార్యవర్గ సభ్యులు పులికంటి రాజేందర్, అల్లె రామారావు, ఎంఎ. వాజీద్, తాళ్ల రవి, ఎండి. ఖాదర్ పాషా, నాయకులు నాగరాజు తదిత రులు పాల్గొన్నారు.

# సరస్వతి శిశు మందిర్ లో సామూహిక అక్షరాభ్యాసం

**మందమర్రి, వుదయం:**



వసంత పంచమి ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సరస్వతి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలో తల్లిదండ్రులు చిన్నారు లను తీసుకువచ్చి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రధాన ఆచార్యులు కట్ట శిరీష, కార్యదర్శి దాసరి రాములు మాట్లాడు తూ విద్యతోనే ప్రగతి సాధ్యమని, గత 50 సంవత్సరాలుగా వసంత పంచమి రోజున శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠ శాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. సరస్వతీ దేవికి అంకితం చేయబడిన వసంత పంచమి పుణ్యదినం రోజున తమ పిల్లలకి అక్షరాభ్యాసం చేయించా లని చాలామంది ఆశపడతారని, చిన్నా రులకు ఓనమాలు దిద్దించి వారి చదువుకు మొదటి అడుగు వేయిం చడం జరిగిందని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమానికి కళ్యాణ్ సూపర్ మార్కెట్ యాజమాన్యం అక్షరాభ్యాసం యొక్క పూర్తి సామాగ్రి పలక, బలపం, నోటుబుక్కులు అందించారు. ప్రతి సంవత్సరం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో జరిగే సామూహిక అక్షరా భ్యాసానికి ఆనవాయితీగా కళ్యాణ్ సూపర్ మార్కెట్ యాజమాన్యం అక్ష రాభ్యాసం సామాగ్రిని పూర్తిగా ఉచి తంగా అందించడం జరుగుతుంది.

# అక్రమ విద్యుత్ కనెక్షన్ వల్ల వ్యక్తి మృతి

## నిందితుడికి మూడు సంవత్సరాల ఆరు నెలల కారాగార శిక్ష

**జయశంకర్ భూపాలపల్లి వుదయం:**



తన పొలం చుట్టూ బైండింగ్ వైర్ ద్వారా అక్రమంగా విద్యుత్ కనెక్షన్ ఇచ్చి, ఒక వ్యక్తి మృతికి కారణమైన నిందితుడికి భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి హెచ్.రమేష్ బాబు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,10,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరిం చారు.అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా లోని, మల్హర్ మండలం, తాడిచెర్ల గ్రామానికి చెందిన అంగజాల దేవయ్య అనే వ్యక్తి తన పొలం రక్షణ కోసం పొలం చుట్టూ బైండింగ్ వైర్ ఏర్పాటు చేసి అక్రమంగా విద్యుత్ కనెక్షన్ ఇచ్చాడు అని తెలిపారు ఈ క్రమంలో తేదీ 29.10.2017 న అదే గ్రామానికి చెందిన బుర్ర సదయ్య అనే వ్యక్తి కాలుకు విద్యుత్ వైర్ తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు అని వెల్లడించారు ఈ ఘటనపై మృతుడు సదయ్య భార్య బుర్ర పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి కొయ్యూరు పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ. బి.స్వామి కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి కాటారం సీఐ చి. శంకర్ రెడ్డి, నిందితుడిని అరెస్టు చేసి, సమగ్రమైన దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు అని తెలిపారు విచారణ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ సమర్థవంతమైన వాదనలు వినిపిం చగా, ప్రస్తుత కాటారం సీఐ. నాగార్జు నరావు, ప్రస్తుత కాటారం ఎస్సై నరేష్, పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్, జి. వెంకన్న (ఏఎస్సై)తోపాటు సీడీవో, కె. రమేష్ లు సాక్షులను కోర్టులో ప్రవేశపె ట్టారు అని ఈ కేసులో సమర్థవంతంగా పని చేసిన అధికారులను జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ ప్రత్యేకంగా అభినంద నస్తూ ప్రకటనలో వెల్లడించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు





ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, జనవరి 23 వుదయం:**

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నితికా పంత్ హెచ్చరించారు. శుక్రవారం కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేయరాదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది నిరంతరం గస్తీ కాస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్ 100 కాల్స్ కి త్వరతగతిన స్పందించాలని అన్నారు. రాబోయే గంగాపూర్ జాతర, బాలేశ్వర స్వామి జాతరల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజలకు రోడ్డు ప్రమాదాల గురించి మరింత అవగాహనా కలిగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణ మయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్ నగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సతీష్, డి సి ఆర్ బి ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ పరిధిలో రాత్రి 7గంటలతరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది

**గద్వాల జనవరి 23**

**(వుదయం ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఫోర్ వీల్ వాహనాలు కానీ టూవీలర్ వాహనాలు కానీ ఎదురొచ్చే ఎల్ఈడి లైట్స్ వల్ల కళ్లు ఏమి కనిపించకుండ పోతున్నాయి. వాహనాలు ఈ మధ్య కొత్తగా ఎల్ఈడి లైట్స్ వస్తున్నాయి ఆర్టీవో నియంత్రణ లేదు. గతంలో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ పెయింట్ కానీ బ్లాక్ స్టిక్కర్ కానీ, వేస్తే కానీ వాహనాలకు అనుమతి నిచ్చే వారుకాదు ఇప్పుడు ఆరూల్ తీసేసారో



ఏందో తెలీదు ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల కాంతి వల్ల కళ్లకు ఏమీ కనపడకుండా పోయి ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి,
కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న ఎల్ఈడి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్ధరించాలి. అని గద్వాల జిల్లా ప్రజలు వాహనదారులు కోరుకుంటున్నారు

## చట్టాలపై బాలికలకు అవగాహన సదస్సు

**మహబూబ్ నగర్ జనవరి 23(వుదయం ప్రతినిధి)**



చట్టాలపై బాలికలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. జాతీయ బాలికా దినోత్సవంను పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా 0 నుండి 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అన్ని పాఠశాలలు, కళాశాలలో వారి హక్కులు చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ముఖ్యంగా బాలికలపై జరిగే లైంగిక దాడులపై అనేది 18 సంవత్సరాల లోపు పిల్లలను లైంగిక వేధింపులు, లైంగిక దాడుల నుండి రక్షించడానికి లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం పిఓసిఎస్ఓ యాక్ట్ - 2012 పై అవగాహన కల్పించారు. పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం, నేరస్థులకు కఠిన శిక్షలు విధించడం, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడంపై అవగాహన కల్పించారు.

## రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలి



**ఖమ్మం, వుదయం:**
నగరంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. మంత్రి వర్యులు, శుక్రవారం ఖమ్మం 53వ డివిజన్ లో 3 కోట్ల 98 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 33 మంది దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాబోయే తరాలకు ఉపయోగపడే విధంగా నగరంలో రహదారుల విస్తరణ పనులు ప్రజలు ఒప్పుకుంటే చేపడతామని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి పనులు పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడేలా నాణ్యతతో నిర్మించాలని అన్నారు. నగరంలో ప్రజలు ప్లాస్టిక్ వాడటం తగ్గించాలని అన్నారు. మురికి కాల్వలో చెత్త వేయడం ద్వారా నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. నగరం పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యాలు బాగుంటాయని, మన సంపద పెరుగుతుందని అన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో నేడు గాలి సరిగాలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆ పరిస్థితి మనకు రావద్దని మంత్రి తెలిపారు.
ఖమ్మం జిల్లాకు అవసరమైన విద్య, వైద్యం, జాతీయ రహదారులు, నీటి పారుదల నగరంలోని డివిజన్ లలో ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన పనులు నిర్మించడంతో పాటు వాటిని సరిగ్గా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం అవసరమైన కార్యక్రమాలను జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ★ 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను నేడు ఉదయం మంత్రివర్యులు ప్రారంభించారని, దీని వల్ల 7 డివిజన్ల వరకు ప్రజలకు వైద్య సేవలు అందుతాయని అన్నారు. రోడ్డు విస్తరణ, లింక్ రోడ్ల నిర్మాణ పనులపై మంత్రివర్యులు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. గాంధీ చౌక్ వద్ద మరో హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేశామని, దీనిని త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ గా ఖమ్మం నగరం అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. 155 కోట్లతో మార్కెట్ యార్డు అభివృద్ధి చేస్తున్నామని, నగరంలో తీగల వంతెన, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరానికి అవసరమైన అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మంత్రివర్యులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అధికారులుఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ విజేత, ఆర్డీఓ నరసింహా రావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి




జిల్లా కలెక్టర్ విజయేంది రాబోయ

**మహబూబ్ నగర్ జనవరి 23(వుదయం ప్రతినిధి)**

వేసవి కాలం సమీస్తుండడంతో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.శుక్రవారం త్రాగు నీటి సమస్య తలెత్తకుండాఉండేందుకు గాను ముందస్తు చర్యలో భాగముగా జిల్లా కలెక్టర్ కోయిల్ కొండ మండలం లోని రాంకొండ గుట్ట సమీపంలో నిర్మించినటువంటి 19 ఎం ఎల్ డి మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పరిశీలించారు. నీటి శుద్ధి జరిగే విధానం,
గ్రామాలకు త్రాగు నీరు సరఫరా చేసే విధానం పరిశీలించి సంతృప్తి ఆమె వ్యక్తం చేశారు. అలాగే 19 ఎం. ఎల్. డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుండి సరఫరా అవుతున్న గ్రామాలలో ఒకటైన జమలాపురం గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. గ్రామస్తులతో మంచి నీరు సరిగ్గా వస్తున్నదా?, టాంకులు శుభ్రము చేస్తున్నారా? బ్లీచింగ్ పౌడర్ కలుపుతున్నారా? అని ప్రశ్నించి వారి చెప్పిన సమాదానములకు సంతృప్తి వ్యక్తం చేశారు. వి డబ్ల్యూ ఎస్ సి చైర్మన్ , సభ్యులతో నీటి సరఫరా కు సంబందించిన అంశములను ఆమె చర్చించారు.

గ్రామ పంచాయితీ వారు నీటి సరఫరాకు సంబందించి నిర్వహణ చేస్తున్న రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు మిషన్ భగీరథ ఎస్.ఈ.జగన్మోహన్,మిషన్ భగీరథ ఈ ఈ.(గ్రిడ్ ) శ్రీనివాస్, ఈ ఈ.(ఇంట్రా) జయ బాయిజమలా పురం గ్రామ సర్పంచ్ సంధ్యా రాణి,మిషన్ భగీరథ డీఈఈఏ ఈ ఈ లు పాల్గొన్నారు.

## మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే



**ఆసిఫాబాద్, జనవరి 23 (వుదయం ప్రతినిధి) :**

సమ్మక్క సారలమ్మలను సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు మొక్కులు చెల్లించుకున్నారు. ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలంలోని గోంట్లపేట్ గ్రామంలో శుక్రవారం సమ్మక్క సారలమ్మలకు నిలువెత్తు బంగారం తూకం వేసి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం సిర్పూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన దేవతల కృప వలన అందరికీ మేలు చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచులు భక్తు రాంచందర్, అన్నం రుక్మబాయి గణపతి, చప్పిడి రవి, బొట్టుపల్లి హరీష్ కృష్ణవేణి, నాయకులు ఘనపురం నాగేష్, చిలువేరు భాస్కర్, జునగరి మధుకర్, ప్రభాకర్, రాజన్న, వెంకన్న, బండి ప్రభాకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబు అవుతున్న అడవి తల్లుల జాతర

*ఖానాపూర్ లో ఏళ్ల నాటి చరిత్ర కలిగిన సమ్మక్క సారలమ్మ జాతర జాతరకు మంత్రి సహకారంతో నూతన రోడ్డు*

మంథని: గుడి లేదు, గుడి గోపురం లేదు, ఉన్నది ఒకటే నమ్మకం. అడవి తల్లుల జాతరకు సర్వం సిద్ధమవుతుంది. మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో ఏళ్ల నాటి చరిత్ర కలిగిన సమ్మక్క సారలమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గోదావరి నది తీరని ఉన్నటువంటి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు మండలంలోని చుట్టుపక్క గ్రామాల ప్రజలు వచ్చి మొక్కులు సమర్పించుకుంటారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఘనంగా ఖానాపూర్ సమ్మక్క సారలమ్మ జాతర వైభవంగా నిర్వహిస్తారు. స్థానికుల చరిత్ర ప్రకారం కాకతీయుల కాలం నుండి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతుంది. పున్నమి వెన్నెల్లో, చుట్టూ అడవుల్లో ఎంతో వైభవంగా జరిగే జాతరకు పౌర్ణమి నాడు శ్రీ సమ్మక్క వాహనమైన పెద్దపులి వచ్చి జాతర ప్రారంభిస్తుందని గ్రామస్తుల విశ్వాసమైన నమ్మకం. గోదావరినది తీరాన రుద్ర పాదాలకు పుణ్యక్షేత్రంగోదావరి నదిలో స్నానమాచరించి, శ్రీ రుద్ర పాదాల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న తర్వాత సమ్మక్క సారలమ్మలను దర్శించుకుంటారు. కాకతీయ కాలంలో రాజులు నిర్మించిన రుద్ర పాదాల పుణ్యక్షేత్రం చరిత్రకు నిదర్శనం. గోదావరి నది తీరాన ఉన్నటువంటి శ్రీ రుద్ర పాదాల పుణ్యక్షేత్రంలోని ఉత్సవ విగ్రహాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నయి. గోదావరి నది ఉత్తర వాహినిగా ఇక్కడ ప్రవహించడం ప్రత్యేకత. అమ్మవార్ల జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి ప్రధాన పూజారి బిరుదు లచ్చయ్య అమ్మవార్ల జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరకు వచ్చేటువంటి భక్తుల సంఖ్య పెరుగుతుంది. గ్రామస్తుల సహకారంతో ఇక్కడ అభివృద్ధి కూడా జరుగుతుంది. భక్తులు క్రమశిక్షణతో మొక్కులు సమర్పించుకోవడం ఆనందకర విషయం. అమ్మవార్లు ఎంతో మహిమాన్విత కలిగినవి. మా తాతల కాలం నుండి అమ్మవార్ల పూజలో పాల్గొనడం మా అదృష్టం. ఖానాపూర్ గ్రామ ప్రజలే కాకుండా మండలంలోని చుట్టుపక్క గ్రామ ప్రజలు కూడా ఇక్కడికి వచ్చి మొక్కులు సమర్పించుకుంటారు. ఇక్కడ అమ్మవార్లు స్వయంగా వెలిసినట్టు భక్తులు విశ్వసిస్తారు. మరికొన్ని అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది. మంత్రి చొరవతో నూతన రోడ్డు....మంత్రి శ్రీధర్ బాబుకు రుణపడి ఉంటాం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు సేమంతుల ఓదెలు తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో అమ్మవార్ల జాతర వరకు నూతన రోడ్డు నిర్మాణం కావడం ఆనందకరమైన విషయం. నూతన రోడ్డు మంజూరు విషయంలో గ్రామస్తులు తరఫున మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు. మంత్రి శ్రీధర్ బాబుకు రుణపడి ఉంటాం. ఎక్లాస్ పూర్ నుంచి ఎల్. మడుగు వరకు నూతన రోడ్డు మంజూరు కావడం రైతులకు ఎంతో ఉపయోగకరం. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరలో భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి. ఖానాపూర్ లో విశిష్టమైన జాతర జరగడం నిజంగా మా గ్రామస్తులు అదృష్టం. ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తాంఖానాపూర్ గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య సమ్మక్క సారలమ్మ జాతరను ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తాం. మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి జాతరలోని పలు సమస్యలను తీసుకువెళ్తాం. జాతర వద్ద భక్తులకు తగినన్ని ఏర్పాట్లు జరిగేలా కృషి చేస్తాం. నూతన రోడ్డు మంజూరైన తర్వాత జాతర జరగడం బాగుంది. శ్రీ సమ్మక్క సారలమ్మ ఆశీస్సులు గ్రామంలోని ప్రజలందరి ఉండాలి. అమ్మవార్ల దయతో గ్రామంలోని ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉండాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాతర జరుపుకోవాలి. గ్రామస్తులు ప్రతి ఒక్కరు సహకరించాలి

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**ఆసిఫాబాద్, జనవరి 23 ( వుదయం) :**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బీజేపీ నాయకులు అందజేశారు. సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జాడి దిగంబర్,
వాసి ఉల్లా ఖాన్, మెసరం రాజారాం, కోరెత తిరుపతి, ఆదే అశోక్, బెనికి శ్యాంసుందర్, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చూపంతా కరీంనగర్ కార్పొరేషన్ వైపే

**మేయర్ పదవిని కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యం : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.**




కరీంనగర్, జనవరి 23 (వుదయం ప్రతినిధి): కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందా? లేదా? అనే దానిపై రాష్ట్రమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈసారి బీజేపీకి మంచి వాతావరణం ఉందని, కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవిని కైవసం చేసుకోవడమే లక్ష్యమని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నేతలు పెద్ద ఎత్తున బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.వారందరినీ సాదరంగా ఆహ్వానించడంతోపాటు కలిసికట్టుగా పనిచేసి కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గెలిచే అవకాశమున్న చోట పార్టీ కార్యకర్తలకే టిక్కెట్లు ఇస్తామని పునరుద్ఘాటించారు.ఈరోజు కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్స్ లో బీజేపీ నేతల సమావేశం జరిగింది. 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణరెడ్డి తన అనుచరులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. అట్లాగే 56వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తాటి ప్రభావతి తన అనుచరులతో కలిసి సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. అనంతరం జరిగిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లరమేశ్, సీనియర్ నేతలు ఓదేలు, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్, డాక్టర్ పుల్లెల పవన్, బోయినపల్లి ప్రవీణ్, గుజ్జ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా సమావేశానికి హాజరైన నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ ''బీజేపీలో పార్టీ నిర్ణయమే ఫైనల్. పార్టీ కంటే పెద్దోళ్లు ఎవరూ లేరు. ఎవరున్నా లేకున్నా పార్టీ కొనసాగుతుంది. గతంలో ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉండే. ఇప్పుడు వరుసగా 3సార్లు అధికారంలో కొనసాగుతోంది.''అని చెప్పారు. దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ వారసత్వ కుటుంబ రాజకీయాలతో దేశాన్ని కుంటుపడేసిందన్నారు. అట్లాంటి కాంగ్రెస్ పార్టీని ఈ దేశంలో లేకుండా చేయడమే లక్ష్యంగా మోదీ నాయకత్వంలో కాంగ్రెస్ ముక్త్ భారత్ నినాదంతో కసితో పనిచేస్తున్నామని చెప్పారు. ''కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలకే పరిమితమైంది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా కసితో పనిచేస్తున్న జిల్లాల్లో కరీంనగర్ అగ్రస్థానంలో ఉంది. ప్రజా సంగ్రామ యాత్ర సక్సెస్ లో కరీంనగర్ జిల్లా కార్యకర్తల భాగస్వామ్యం చాలా ఎక్కువ. కరీంనగర్ కార్యకర్తల సహకారంవల్లే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సక్సెస్ అయిన. ఈ నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందా? లేదా? అనే దానిపై రాష్ట్రమంతా ఎదురు చూస్తోంది''అని పేర్కొన్నారు.''బీజేపీకి అద్భుతమైన మంచి వాతావరణం ఉంది. ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున నాయకులు రావడానికి సద్ధంగా ఉన్నారు. వాళ్లను రానీయకుండా కొందరు అడ్డుకోవాలనుకుంటున్నారు. ఇది సరికాదు. కరీంనగర్ మేయర్ సీటును బీజేపీ కైవసం చేసుకోవాలంటే అందరం కలిసి పనిచేయాలి''అని కోరారు.కరీంనగర్ మేయర్ సీటును కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అందుకోసం దేనికైనా తెగించడానికి సిద్ధపడదామని చెప్పారు. ఎన్నడూ లేని విధంగా కార్పొరేషన్ ఎన్నికల్లో టిక్కెట్ల కోసం తాకిడి ఎక్కువగా ఉందని, ఒక్కో డివిజన్ కు 20 మందికిపైగా టిక్కెట్ ఆశిస్తున్నారని చెప్పారు. గెలిచే అవకాశమున్న చోట పాత కార్యకర్తలకే తప్పనిసరిగా టిక్కెట్లు ఇస్తామని, కష్ట పడినా గెలిచే అవకాశం లేనిచోట ప్రత్యామ్నాయం చూస్తామని తెలిపారు. వివిధ సర్వే నివేదికల ఆధారంగానే టిక్కెట్లు ఇస్తామని, టిక్కెట్లు రానివారిని సముదాయించాల్సిన బాధ్యత జోన్ అధ్యక్షులు, పార్టీ నేతల పైనే ఉందని చెప్పారు. ''వివిధ పార్టీలకు చెందిన నేతలు బీజేపీలోకి వచ్చినా వాళ్లకే టిక్కెట్లు గ్యారంటీగా ఇస్తామనే అవకాశమే లేదు. అంతిమంగా సర్వే నివేదికల ఆధారంగానే టిక్కెట్లు కేటాయింపు ంటుంది''అని స్పష్టం చేశారు.

## సిద్దిపేట పట్టణంలో వసంత పంచమి వేడుకలు

***ఉచిత అక్షరాభ్యాసం, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ***

**సిద్దిపేట వుదయం:**





వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సిద్దిపేట పట్టణంలోని అనుషేతన్ ఇండియా కె స్కూల్, నైన్ ఎడ్యుకేషన్ సంస్థల ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శృంగేరి శారదా పీఠానికి చెందిన పూజారి గారు ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులకు ఉచితంగా అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా విద్య ప్రారంభానికి సంబంధించిన అక్షరాభ్యాస కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి పిల్లలకు సరస్వతి అమ్మవారి ఆశీస్సులు అందించారు. అనంతరం నైన్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి స్కూల్ యజమాన్యం, ప్రిన్సిపాల్ ముఖ్య అతిథులుగా హాజరై వసంత పంచమి ప్రాధాన్యతను వివరిస్తూ విద్యే జీవితానికి పునాది అని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం మీద వసంత పంచమి వేడుకలు ఆధ్యాత్మికత, విద్యా ప్రాముఖ్యతను చాటుతూ ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

## మెగా తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం..



.కోరుట్ల జనవరి 23 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు రెండవ మెగా తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో చదువుతున్నటువంటి పూర్వ విద్యార్థులు సాధించినటువంటి విజయాలను ప్రస్తుతం చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి బి నారాయణ విచ్చేశారు అనంతరం జిల్లా విద్యాధికారి పిల్లలను పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు రాబోయే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్భయంగా రాసి జిల్లాలో అత్యుత్తమ ఫలితాలను సాధించడానికి కృషి చేయాలని పిల్లలకు సూచించారు ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## పీఎం శ్రీ పనులు సకాలంలో పూర్తి చేయాలి




జగిత్యాల జనవరి 23 (వుదయం ప్రతినిధి): జగిత్యాల జిల్లాలో పీఎం శ్రీ క్రింద ఎంపికైన 20 పాఠశాలకు సంబంధించి మంజూరైన నిధులు ఆయా పనులకు ఖర్చు చేసి వెంటనే పనులు పూర్తి చేయాలని హెచ్‌ఎం లను ఆదేశించారు
శుక్రవారం రోజు కలెక్టరేట్లో జరిగిన పీఎం శ్రీ క్రింద ఎంపికైన 20 పాఠశాల కు సంబంధించిన హెచ్‌ఎం లతో అదనపు కలెక్టర్ రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత మాట్లాడుతూ పిఎం శ్రీ క్రింద ఎంపికైన పాఠశాలకు మొదట మంజూరైన నిధులను ఆయా పనులకు సకాలంలో ఖర్చు చేసి పనులను నాణ్యతగా పూర్తి చేయాలని సూచించారు ఈ పనులు పూర్తి చేస్తే వెంటనే మరో విడత నిధులు వచ్చే అవకాశం ఉందని అందువల్ల మంజూరైన పనులను తొందరగా పూర్తయ్యే విధంగా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిఈఓ రాము డిటిఓ సోఫియా సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు

## ఎక్సెల్ సర్వీసెస్ సెంటర్ ప్రారంభం.



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మెట్ పల్లి జనవరి 23 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణంలో ఎక్సెల్ సర్వీస్ సెంటర్ ను శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ సర్వీస్ సేవలు జిరాక్స్ కలర్ జిరాక్స్ ప్రింటింగ్ స్కానింగ్ లామినేషన్ స్పెషల్ బైండింగ్ వంటి సౌకర్యాలను పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అనంతరం ఎక్సెల్ సర్వీస్ నిర్వాహకులు జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఎక్సెల్ సర్వీసెస్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు